
www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 16 జూన్ 2024



ఎంఎల్ఎ ఆనందరావుకు అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురం ఎంఎల్ఎగా గెలుపొందిన అయితాబత్తుల ఆనందరావును శనివారం మండలానికి చెందిన సహకార సొసైటీ ఉద్యోగులు కలిసి అభినం దించారు.అనంతరం ఎంఎల్ఎ ఆనందరావు ను సత్కరించారు. సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నారు. ఎంఎల్ఎను అభినందించిన వారిలో సహకార ఉద్యోగులు ఆకుల సూర్య ప్రభాకరరావు, సలాది గణేశ్వర రావు, మంచెం బాబి, కె.శ్రీనివాసరాజు, పి.సత్యనారాయణ, ఎ.గణేష్, ఎన్.సురేష్, పోలిశెట్టి దుర్గాప్రసాద్, ఎన్.తరుణ్, పి.బాలరాజు, పి.వెంకటరాజు ఉన్నారు.



అభినందిస్తున్న సహకార సొసైటీ ఉద్యోగులు

అమాత్యా.. సమస్యలివిగో..

- కాకినాడ సెజ్‌లో కానరాని పరిశ్రమలు
- ఆధునీకరణకు నోచుకోని ఏలేరు
- ఉమ్మడి జిల్లాలో రహదారులు అధ్వానం
- తీర ప్రాంతానికి కొరవడిన రక్షణ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఏళ్ళు తరబడి పరిష్కరించలేకపోతున్న నేతల తీరుని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల సమయంలో హామీలను గుప్పిస్తున్నా ఆ తర్వాత పాలకులు వాటి ఊసెత్తడం లేదు. దీంతో దీర్ఘకాలికంగా సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అనేక రంగాలు కుంటుపడ్డాయి. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయాయి. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని అవకాశాలు ఉన్నా నిర్లక్ష్యం వెంటాడుతోంది. రైతాంగం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. పేద, సామాన్య వర్గాలు వైద్యం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ సమస్యలే. నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కీలక సమస్యలకు ఈ సారైనా పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం ప్రజల నుంచి వ్యక్తమవుతుంది. కొత్త పాలకులకు సమస్యలు సాదరంగా స్వాగతం పలుకుతున్నాయి. కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎంగానే కాక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో ఈ జిల్లాలో కొన్ని కీలక సమస్యలు ప్రస్తావన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పరిశ్రమలొస్తే ఉపాధి మార్గాలు

కాకినాడ పరిసరాల్లో ఒఎన్‌జిసి ఆధ్వర్యంలో రిఫైనరీ ఏర్పాటు సహా పలు ఆయిల్ కంపెనీలు తీసుకొస్తామని కాకినాడ సెజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2006లో భూసేకరణ చేసింది. యూ.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో 10,500 ఎకరాల పరిధిలో కాకినాడ సెజ్ విస్తరించి ఉంది. వీటిలో 2,180 ఎకరాలను రైతుల పేరిట రిజిస్ట్రేషన్ పూర్తి చేసి విడతల వారీగా తిరిగి ఇచ్చేశారు. అప్పటి నుంచి మిగిలిన 8,320 ఎకరాల్లో పరిశ్రమలు రాకపోగా 18 ఏళ్లుగా భూములన్నీ ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. కొత్త ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా, కీలక శాఖలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పాడలో నిర్వహించిన సభలో కాకినాడ సెజ్ రైతులకు న్యాయం చేయడంతోపాటు ఇక్కడ కాలుష్యం లేని పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీపై నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇక్కడ పరిశ్రమలొస్తే అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని భావిస్తున్నారు.

ఆధునీకరిస్తేనే రైతులకు మేలు

ఏలేరు ఆయకట్టు కింద శివారు పంట పొలాలకు సాగునీటి సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. ఏలేరు ఆధునీకరణ లేకపోవడంతో కాలువలు అధ్వానంగా మారిపోయాయి. దీంతో పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, పెద్దాపురం, సామర్లకోట తదితర ప్రాంతాల శివారు రైతులకు కష్టాలు రెట్టింపు అవుతున్నాయి. వైసిపి పాలనలో ఆధునికీకరణకు రూ.139 కోట్లతో ధర్మవరం వద్ద శంకుస్థాపన చేశారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో 60 శాతం పనులు పూర్తయ్యాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫేజ్-1, ఫేజ్-2లో రూ.394 కోట్ల నిధులతో అభివృద్ధి చేపడుతామని హామీ ఇచ్చినా నేటికి అమలు కాలేదు. మరోవైపు జిల్లాలో ప్రధాన పంట కాలువలు సైతం ఆధునీకరణకు నోచుకోక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నూతన ప్రభుత్వం, జిల్లాకు చెందిన మంత్రి పవన్ ఈ ప్రధాన సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని రైతాంగం కోరుతోంది.



కాకినాడ సెజ్‌లో ఖాళీగా ఉన్న భూమి

కాకినాడ జిజిహెచ్‌లో సమస్యలు తిష్ట

ప్రస్తుతం 1,165 పడకలు ఉన్న కాకినాడ జిజిహెచ్‌లో సమస్యలు నిత్యం రోగులను వేధిస్తున్నాయి. ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులను ఉంచుతున్నారు. సరిపడా పడకలు లేకపోవడమే దీనికి కారణం. ప్రభుత్వం నుంచి వైద్య రంగానికి నిధుల విడుదలలో నిర్లక్ష్యం కారణంగా రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. పలు విభాగాల్లో వైద్యులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. కీలక వైద్య సేవలు సక్రమంగా అందడం లేదు. ముఖ్యమైన స్కానింగ్‌ల విషయంలో రిపోర్టులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకోవడంతో సరైన సమయానికి వైద్య సేవలు పొందలేకపోతున్న రోగుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం జిజిహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాల్సి ఉంది.

రహదారులు అధ్వానం

మూడు జిల్లాల్లో 10,859 కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారులు (ఎన్‌హెచ్) 16, 216 ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులు ఉన్నాయి. కాకినాడ జిల్లాలో 3,060 కిలోమీటర్లు, తూర్పు గోదావరి జిల్లాలో 4,329, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 3,466 కిలోమీటర్లు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 1300 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నట్లు ఆయా శాఖల అధికారులు ఇప్పటికే గుర్తించారు. కొన్ని రోడ్లు బాగానే ఉన్నా ఎక్కువ వాహనాలు నడిచే రోడ్లు దారుణంగా మారాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల మరమ్మతులు గాని, నూతన నిర్మాణాలు గానీ చేపట్టకపోవడంతో పలువురి ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వీటిని చక్కదిద్దేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ప్రమాదకరంగా తీరం

కాకినాడ- ఉప్పాడ మధ్య తీర ప్రాంతం ప్రమాదకరంగా మారింది. ప్రకృతి కన్నెర్ర చేసినప్పుడల్లా తీరం అతలాకుతలం అవుతోంది. 17 ఏళ్ల క్రితం 'జియోట్యూబ్' టెక్నాలజీతో ఏర్పాటు చేసిన రక్షణ ఐదేళ్ల క్రితం పూర్తిగా ధ్వంసమయింది. సముద్ర కోత వల్ల కొన్నేళ్లుగా సుమారు 300 ఎకరాలు కోతకు గురైతే ఈ పాలకులు ఏం చేశారని ఎన్నికల ప్రచార సభలో పవన్ కళ్యాణ్ గత పాలకులను ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సముద్రపు కోత నివారణకు శాశ్వత పరిష్కార మార్గాలను చూపుతామని హామీ ఇచ్చిన నేపథ్యంలో తీర ప్రాంత వాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి అవమానం కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన ఇద్దరు వ్యక్తులను ఈ నెల 14న పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలో సంచలనం సృష్టించిన యర్ర పోతవరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి, అసభ్యమైన రాతలతో పోస్టర్ అంటించిన కేసును రామచంద్రాపురం డిఎస్‌పి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించారు. శనివారం డిఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం.. పంపన వారిపాలెం గ్రామానికి చెందిన పిల్లి రాంబాబు, ఎర్ర పోతవరం లాకుల వద్ద గల కోరుకొండ స్వామి నాయుడు పథకం ప్రకారం ఈనెల 8న రాత్రి సమయంలో చెప్పులదండను, అసభ్యకరంగా రాసిన పోస్టర్‌ను అంబేద్కర్ విగ్రహం ఎడమ చేతికి తగిలించారు. ఇది గమనించిన గ్రామస్తులు పరిసర ప్రాంతాల ఎస్‌సిలు, బిసిలు ఆందోళనకు దిగారు. దీనితో ఆందోళనకారులతో మాట్లాడిన రామచంద్రపురం డిఎస్‌పి బి.రామకృష్ణ , సిఐ పి.దొరరాజులు నేరస్తులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దీనిపై స్థానిక మంత్రి సుభాష్ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. గ్రామస్తుడు విప్పర్తి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేసిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, సెల్‌ఫోన్ల ఆధారంగా నిందితులను గుర్తించారు. వర్గ వైషమ్యాలు సృష్టించేందుకు తామిద్దరం చెత్తకుప్ప నుంచి చెప్పులు దండలు సేకరించి ఈ సంఘటనకు పాల్పడినట్లు విచారణలో నిందితులు అంగీకరించారని పోలీసులు తెలిపారు. నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసి వారు ఉపయోగించిన వస్తువులను, సెల్‌ఫోన్లను, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను శనివారం కోర్టులో హాజరుపరిచినట్లు డిఎస్‌పి వివరించారు. ఈ కేసును చేధించేందుకు కె.గంగవరం ఎస్ఐ జానీ బాష, ద్రాక్షారమ ఎస్ఐ సురేంద్ర, పోలీస్ సిబ్బంది సహకరించారని డిఎస్‌పి తెలిపారు. కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్‌పి అభినందించారని ఈ సందర్భంగా డిఎస్‌పి తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి రామకృష్ణ, సిఐ దొరరాజు

శివల హైస్కూల్లో 139 మందికి పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం శివల హైస్కూల్లో శనివారం విద్యార్థులకు ఈ ఏడాది మంజూరైన టెక్స్ట్ పుస్తకాలను, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. మొత్తం 139 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. హెచ్ఎం కృపాలాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ అందజేస్తున్న సౌకర్యాలు ఉపయోగించు కుని మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఇళ్ళ సూర్యనారాయణ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ సభ్యులు సిలం త్రిమూర్తులు, వినకోటి లవరాజు, సన్నపురాజు, ఉపాధ్యాయులు గయాసుద్దీన్, టేకుమూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



శివల హైస్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

వసంతవాడ ఎంపిపి పాఠశాల్లో..

ఆత్రేయపురం : మండలంలోని వసంతవాడ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.10 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు, పెన్నులను గ్రామ పోస్టుమాస్టర్ వితరణ చేశారని ఎంఇఒ పి.వి. ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన పంపిణీ చేసిన పుస్తకాలను పెన్నులను ఎంఇఒ వరప్రసాదరావు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమం లో పెన్మత్స లక్ష్మీ, దేశరాజు, సీతా రామరాజు, బైర్రాజు బంగార్రాజు, జగ్గారాజు, పాఠశాల ఉపాధ్యాయులు కనక దుర్గ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ కౌలు కార్డులపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆలమూరు

నర్సిపూడిలో తమ భూములపై నకిలీ కౌలుకార్డుల మంజూరుపై బాధిత రైతులు శనివారం ఆలమూరు తహశీల్దార్ డివిఎన్.అనిల్‌కుమార్‌ను మండల రెవెన్యూ కార్యాలయంలో కలిశారు. బాధిత భూ రైతులంతా కలసి భూ యజమాని, సంబంధిత భూ కౌలుదారుని అనుమతి లేకుండా రెవెన్యూ అధికారులు కౌలు కార్డులు ఎలా మంజూరు చేస్తారని, న్యాయం చేయాలని కోరుతూ ఆలమూరు తాహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ బాధిత రైతులతో అన్నారు.



ఫిర్యాదు అందజేస్తున్న బాధిత రైతులు

సమగ్ర విచారణ చేస్తాం: తహశీల్దార్

బాధిత రైతుల ఫిర్యాదుపై సంఘటన జరిగేటప్పటికీ విధుల్లో ఉన్న విఆర్ఒ సుదర్శన్ ను ప్రశ్నించాం. దీనికి సుదర్శన్ వివరాలు తెలుపుతూ స్థానిక వైసిపి నేతల ప్రోద్బలంతో ఎల్ఇసి కార్డులు మంజూరు చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. ఇలా ఎన్ని కార్డులు ఉన్నాయో సమగ్ర విచారణ చేసి వివరాలు వెల్లడిస్తామన్నారు. దీంతో సుదర్శన్ ను తదుపరి చర్యల కోసం రెవిన్యూ డివిజనల్ అధికారి వద్దకు పంపినట్లు తహశీల్దార్ అనిల్ కుమార్ వివరించారు.

మంత్రి దుర్గేష్‌కు జనసేన పార్టీ నాయకుల అభినందన

ప్రజాశక్తి-కొత్తపేట

పర్యాటక, సాంస్కృతిక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి జిల్లాకు విచ్చేసిన కందుల దుర్గేష్ కు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారుశ్రీనివాస్ శనివారం అభినందనలు తెలియజేశారు. బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి దుర్గేష్ ను కలిసి ఘనంగా సత్క రించారు..కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం 5 సంతకాలు చేయడంపై హర్షం

ప్రజాశక్తి-కొత్తపేట

సిఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఇచ్చిన హామీల్లో అయిందిటికి సంతకాలు చేయడంపై జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. సిఎం చంద్రబాబు అటు సంక్షేమం ఇటు అభివృద్ధి శరవేగంగా జరుగుతాయని ఆమె అన్నారు.

తొలిసారిగా జిల్లాకు హోం మంత్రి అనిత

ప్రజాశక్తి-కొత్తపేట/అంబాజీపేట

ఎపి రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తొలిసారిగా శనివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్వేది దైవ దర్శనానికి విచ్చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్యద పూర్వకంగా కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ హోం మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



హోం మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలసిన పెదపూడి శ్రీనివాసరావు

హోం మంత్రి అనితను కలిసిన శ్రీనివాసరావు

అంతర్వేది విచ్చేసిన హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితను కె.పెదపూడికి చెందిన టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు శనివారం మర్యాద పూర్వకముగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెను శాలువాతో సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అభిలాషించారు. టిడిపి నాయకులు మంద రాజేష్, తదితరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాఠ్య పుస్తకాలే వినియోగించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండలంలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లోను ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్య పుస్తకాలనే వినియోగించాలని, వారి ఇష్టా రాజ్యాంగ ప్రయివేటు సంస్థలు ముద్రించిన పాఠ్య పుస్తకాలను విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని ముమ్మిడివరం ఎంఇఒ బి.రమణ శ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాటశాలల్లో నిర్దేశించిన విధంగానే ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లోను ప్రభుత్వం సూచించిన పాఠ్య పుస్తకాలను మాత్రమే వినియోగించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు. నగర పంచాయతీ పరిధిలోని భాష్యం పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు సంస్థలకు చెందిన పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో విద్యాశాఖాధికారులు తనిఖీలు నిర్వహించగా సహస్ర పబ్లిషర్స్ బుక్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై తగు చర్యలు నిమిత్తం జిల్లా విద్యా శాఖాధికారులకు నివేదిక సమర్పించామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు చేపడతామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న పాఠ్య పుస్తకాలను కొనుగోలు చేయవలసిన అవసరం లేదని తెలిపారు.

నేటి నుంచి తిరు కల్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి -మామిడి కుదురు

అప్పనపల్లి కోనసీమకు బాల తిరుపతి ఇది. కొబ్బరిలో కొలువైన బాలబాలాజీ స్వామిని గుండెల్లో పెట్టుకుని పూజించే క్షేత్రం అందుకే అప్పనపల్లి అంటే గోదావరి వాసుల హృదయసీమగా భాసిల్లుతోంది. వైనతేయ కెరటాల సవ్వడులను..పరిమళించే ఆధ్యాత్మిక పారవశ్యాన్ని ఆస్వాదిస్తూ..దేవదేవుడిని పూజించడం ఇక్కడ అనిర్వచనీయమైన ఆనందాన్ని ఇస్తుంది. అందుకే ఆ స్వామిని కనులారా చూసేందుకు రోజు వేలాదిమంది యాత్రికులు తరలి వస్తుంటారు ఈ దేవదేవుడు కల్యాణ శోభను సంతరించుకున్నాడు. శ్రీ బాల బాలాజీస్వామి తిరు కళ్యాణమహోత్సవాలను వైభవముగా జరిగే దివ్య కళ్యాణానికి శ్రీవారు శోభాయమానంగా ముస్తాబౌవుతున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సర జేష్య శుద్ధ ఏకాదశి సోమవారం రాత్రి కళ్యాణం నిర్వహిస్తారు. అయిదు రోజులు జరిగే ఉత్సవాలను యాత్రికులు కనులారా తిలకించే శుభ తరుణమిది.

కళ్యాణ మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభంకానున్నాయి ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. శ్రీదేవి, భూదేవిలతో జరిగే శ్రీవారి దివ్య కళ్యాణాన్ని సుమారు 200 మంది భక్త దంపతులు కళ్యాణ క్రతువులో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీరికి స్వామి వారి ప్రతిమ, శేష వస్త్రాలు అందజేస్తారు. టిటిడి నుంచి స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేయనున్నారు ఉత్సవాలను తిలకించేందుకు వచ్చే భక్తులకు నిత్యాన్నదాన సత్రములో భోజనాలు సమకూర్చేందుకు ఏర్పాట్లు చేశారు

ఉత్సవాలకు సకల ఏర్పాట్లు

అయిదు రోజులు జరిగేఉత్సవాలు తిలకించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. యాత్రికులకు ఉచిత భోజన సదుపాయం తో పాటు ప్రత్యేక ప్రసాదాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు వసతి సదుపాయం కలదన్నారు

అణువణువూ ఆధ్యాత్మిక మయమే

శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయ సమీపంలో కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాలు ఉన్నాయి. 12 కిలోమీటర్ల దూరంలో కడలిలో కపోతేశ్వర స్వామి ఆలయం, 40 కిలోమీటర్ల దూరంలో అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆలయాలు, 20 కిలోమీటర్ల దూరంలో అయినవిల్లి లో స్వయంభూవిఘ్నేశ్వర స్వామి ఆలయాలు దర్శనమిస్తాయి.



అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి నవీన ఆలయం

నేటి నుంచి ఆలయంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలు


16న ఆదివారం శ్రీ విశ్వక్సేశనారాధన, పుణ్య హవచనం, మృత్యం గ్రహణం, అంకురార్పణ, హోమం, సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు శ్రీ లక్ష్మీ వల్లభ అన్నమయ్య భజన మండలి కోలాట కార్యక్రమం ఉంటుంది.17న సోమవారం ఉదయం సుప్రభాతసేవ, శ్రీవారికి బాలభాగ నివేదన, మధ్యాహ్నం 2 గంటలకు గ్రామోత్సవం, రాత్రి 8 గంటలకు రాయబారోత్సవం రాత్రి 8.59 గంటలకు దివ్య తిరుకళ్యాణ మహోత్సవం. 18న ఉదయం సుప్రభాతసేవ, వేద పారాయణం హోమం, 4 గంటలకు పండిత సదస్యం, సాంస్కృతిక కార్యక్రమాలు 19న ఉదయం సుప్రభాత సేవ, సహస్రనామార్చన, 10 గంటలకు స్థానిక వైనతేయ గోదావరిలో శ్రీవారికి చక్రస్నానం, ధ్వజావరోహణ, సాంస్కృతిక కార్యక్రమాలు.20న ఉదయం సుప్రభాతసేవ, బాలభోగనివేదన, రాత్రి 7 గంటలకు ద్వాదశ ప్రదక్షణలు, శ్రీ పుష్పయాగం, రుత్విక్ సన్మానం జరుగుతాయి.

బాలబాలాజీ స్వామి ఆదాయం రూ.2.80లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి దేవస్థానం నందు శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.2,34,658 మరియు నిత్యాన్నదాన ట్రస్ట్ నకు రూ.45,392 వెరశి మొత్తం రూ.2,80,050 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ గ్రంది మాధవి తెలిపారు. బాలబాలాజీ స్వామి వారిని 3,697మంది దర్శించుకోగా 3,051మంది అన్నప్రసాదం స్వీకరించారని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు.

కార్టూ'నిజం'



'సిద్ధార్థ శతాబ్ది'లో విలువలతో కూడిన విద్య

ప్రజాశక్తి-కొత్తపేట

'సిద్ధార్థ శతాబ్ది'లో విలువలతో కూడిన విద్య అందించడమే లక్ష్యమని ఆ కళాశాల ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ ఆయన 'ప్రజాశక్తి'కి తెలిపారు. కొత్తపేట ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఆంగ్ల విద్యా బోధన లేని ఆనాటి పరిస్థితుల్లో ప్రప్రథమంగా 2001వ సంవత్సరంలో ఇంగ్లీష్ మీడియం విద్యను సిద్ధార్థ జూనియర్ కళాశాల్లో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అయిన రెడ్డి సుబ్రహ్మణ్యం ఏర్పాటుచేశారని నాగమోహన్ తెలిపారు. కళాశాలల గురించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్మీడియట్ చదవాలి అంటే అమలాపురం, రాజమహేంద్రవరం తదితర దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేది. ముఖ్యంగా బాలికలు దూరప్రాంతాలకు వెళ్లలేక తెలుగు మీడియంలోనే చదవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దానిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాం తంలో ఇంటర్మీడియట్ విద్యను ఇంగ్లీష్ మీడియంలో నెలకొల్పారు. గత 23 ఏళ్లుగా సిద్ధార్థ కళాశాల స్టేట్ ర్యాంకులు సాధిస్తూ ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఏర్పరిచింది. మా కళాశాలలో చదివిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో, ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారని తెలిపేందుకు గర్వపడుతున్నాం. మరొక ముఖ్యవిషయం రెడ్డి సుబ్రహ్మణ్యం తన తల్లిగారు పేరిట రెడ్డి అనసూయమ్మ ట్రస్ట్ నెలకొల్పి దాని ద్వారా అనేకమంది ప్రతిభ వంతులైన మరియు ఆర్థికంగా వెనక బడిన విద్యార్థులకు ఉచితంగా విద్యా బోధన అందిస్తున్నారు. అలాగే క్రీడలపై ఆసక్తి గల విద్యార్థుల ను ఆటల పోటీలలో తీర్చిదిద్దేందుకు ఇండోర్ స్టేడియం నెలకొల్పి దాని ద్వారా షటిల్, బ్యాడ్మిం టన్, కబడ్డీ, వాలీబాల్, కోకో తదితర ఆటలో తర్ఫీదు ఇస్తున్నారు. అలాగే మా కళాశాల్లో విద్యార్థులకు అతి తక్కువ ఫీజులకే హై స్టాండర్డ్ విద్యను అందిస్తున్నాం. అలాగే కళాశాల్లో వాల్యూ ఎడ్యుకేషన్ సెల్ ద్వారా మానవతా విలువల బోధన ను అందిస్తున్నాం. కళాశాలలో 24/7 సెక్యూరిటీ, సిసి టీవీ ద్వారా పర్యవేక్షణ. అలాగే అత్యుత్తమ అధ్యా పక బృందంతో నిరంతర యాజమాన్య పర్యవేక్షణలో విద్యార్థుల విజయమే లక్ష్యంగా వారిని తీర్చిదిద్దుతున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే మా విద్యార్థులను తిరిగి వెళ్లే సమయంలో బస్టాండ్ వద్ద మా సిబ్బంది బస్సు ఎక్కించి మరీ పంపిస్తున్నాం. కళాశాలకు రాని విద్యార్థుల గురించి వారి తల్లితండ్రులకు ఫోన్ చేసి తెలియపరుస్తాం. అలాగే ప్రతి వారం విద్యార్థి యొక్క విద్యా ప్రోగ్రెస్ తల్లిదండ్రులకు తెలియజేస్తాం. డిగ్రీ విద్య కోసం విద్యార్థినులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా 2005లో శతాబ్ది డిగ్రీ కళాశాలను నెలకొల్పాం. డిగ్రీ కళాశాల్లో బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బిఎస్‌సి కెమిస్ట్రీ, బిఎస్‌సి బయోటెక్నాలజీ, బిఎస్‌సి డేటా సైన్స్, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాల్లో విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టుల్లో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. తమ విద్యార్థులు డిగ్రీలో కూడా నైపుణ్యత సాధించి యూనివర్సిటీ ర్యాంకులు సాధిస్తు న్నారని అన్నారు. డిగ్రీ మూడవ సంవత్సరం ఇంటెన్షిప్‌కు సంబంధించి వివిధ ప్రాజెక్ట్ వర్కులు నేర్పించడం ద్వారా విద్యార్థులకు వృత్తివిద్య కోర్సులపై అవగాహన పెంపొందించు కోవడానికి అవకాశం ఏర్పడింది. దాంతో గత రెండేళ్లగా అనేక మంది విద్యార్థులను ఆన్లైన్ ద్వారా మరియు దగ్గరలో ఉన్న పరి శ్రమల వద్దకు తీసుకువెళ్లి కొన్ని అంశాలపై విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. డిగ్రీ అనంతరం విద్యార్థులకు వివిధ కంపెనీల ద్వారా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహింపచేసి అనేక ఉద్యోగాలు విద్యార్థులకు అందించాం. నిరంతర ప్రణాళికల ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తూ వారు లక్ష్యసాధన మేరకు విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు అహర్నిశలు యాజమాన్యం అధ్యాపక బందం శ్రమిస్తూనే ఉంటుందన్నారు విద్యార్థులలో ఉన్న కళాతష్ణను వెలికి తీసేందుకు ఎప్పటికప్పుడు సాంస్కృతికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అలాగే ప్రతి వారం యోగా క్లాసులు నిర్వహించి వారిలో మానసిక ఆరోగ్యం పెంపొందిస్తున్నాము.





డ్యాన్ చేస్తున్న విద్యార్థినులు



కట్టా నాగమోహన్, ప్రిన్సిపల్



రెడ్డి సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్



సిద్ధార్థ శతాబ్ది కళాశాల

నేరాలు ఘోరాలు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజానగరం గ్రామ పరిధిలోని జాతీయ రహదారిలో ఉన్న వాసవి ప్రియ పికిల్స్ సమీపంలో ఒక వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని తనిఖీలు చేయగా ఆ వాహనంలో సుమారు 10,450 కేజీల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆ బియ్యాన్ని ఏలూరు జిల్లా పెదవేగి గ్రామానికి చెందిన ఉప్పల ప్రకాష్‌కు చెందినవిగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వాహన డ్రైవరు కొత్తపల్లి నాగరాజు పెదవేగి నుంచి రాజానగరం మండలానికి తరలిస్తుండగా బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. బియ్యం విలువ రూ.10,75,475 ఉంటుందని, ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు శ్రీనివాసరెడ్డి, భార్గవ మహేష్, లోవరాజు, శివ, సిఎస్‌డిటిటి.దివాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఆర్‌ఎఒ మునిస్వామి, తదితరులు

రాణి ఝాన్సీ లక్ష్మీబాయికి నివాళి

ప్రజాశక్తి - యానాం

రాణి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతిని శనివారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి ఆర్‌ఎఒ మునిస్వామి, ఎస్‌పి రాజశేఖరన్, ఎస్ఐ మురుగానందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భగవాన్, కొల్లు ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఎంఎల్‌ఎ దాట్లతో సిహెచ్‌సి వైద్యులు

ఎంఎల్‌ఎ దాట్లను కలిసిన సిహెచ్‌సి వైద్యులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజును సిహెచ్‌సి సూపరింటెండెంట్ శిరీష ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఎంఎల్‌ఎ ఆరా తీశారు త్వరలో ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.


పందిరి రాటకు పూజలు చేస్తున్న భక్తులు

మరిడమ్మ జాతర పందిరి రాటకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆషాడ మాసం అమావాస్య రోజు ప్రారంభమై 37 రోజులపాటు జరిగే పెద్దాపురం మరిడమ్మ జాతరకు సంబంధించి శనివారం పందిరిరాటకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహన్ రావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఆసాధులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం టిడ్కో సబ్ స్టేషన్ పనులు, వార్షిక మరమ్మతుల కారణంగా ఆదిత్య ఫీడర్, టిడ్కో ఫీడర్ ఏరియాలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎవిఎన్‌డిఎస్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల ఏడిబి రోడ్డు ఇండస్ట్రియల్ పార్క్, ఆదిత్య కళాశాల, సూరంపాలెం రోడ్డు, జగనన్న కాలనీ ఏరియా, పెద్దాపురం - ఆనూరు అగ్రికల్చర్ లైను, బృందావన్ కాలనీ, వాలు తిమ్మాపురం రహదారిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

17 నుంచి భీమేశ్వరుని దర్శనానికి అనుమతి

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 17వ తేదీ నుంచి కుమార రామ భీమేశ్వర స్వామి దేవస్థానంలో భీమేశ్వరుని దర్శనాలు, 'మూలవిరాట్' దర్శనానికి అనుమతించడం జరుగుతుందని ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు చేసేందుకు ఈ నెల 23వ తేదీ వరకూ అనుమతి లేదన్నారు. కావున భక్తులు దేవస్థానం నిర్వాహకులకు సహకరించాలన్నారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం సుధా కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో మిగిలి ఉన్న సీట్లకు బిసి కులాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎర్నెస్ట్ సికెపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ దరఖాస్తులను, స్టడీ సర్టిఫికెట్లను ఈనెల 21వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా అందించాలని సూచించారు. ఈ అవకాశాన్ని బిసి కులాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొత్త ప్రభుత్వంపై ఎన్నో ఆశలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఈనెల 12న ఎపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. అదే వేదికపై కూటమి మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు మూడు మంత్రి పదవులు దక్కాయి. ముగ్గురూ కూడా కొత్త ముఖాలే కావడం విశేషం. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వంపై ఉమ్మడి జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక రంగాలు కుంటుపడగా అభివృద్ధి అంతంతమాత్రంగానే జరిగింది. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఈ జిల్లాకు అనేక హామీలను ఇచ్చారు. కీలక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పుకొచ్చారు. సంక్షేమంతోపాటు అభివృద్ధిని సమానంగా చేపడతామని వివరించారు.

ప్రధానంగా కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జనసేనానికి అందరూ ఆశించినట్లుగానే ఉప ముఖ్యమంత్రి పదవి వరించింది. అంతే కాకుండా చంద్రబాబు క్యాబినెట్లో కీలక శాఖలను కూడా పవన్‌కు అప్పగించారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. వైసిపి పాలనలో గ్రామపంచాయతీల నిధులను ఇతర అవసరాలకు మళ్లించడంతో పల్లెల్లో పాలన పట్టు తప్పింది. ప్రధాన సమస్యలు గ్రామీణ ప్రజలను ఇప్పటికీ వేధిస్తూనే ఉన్నాయి. పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు వంటి ప్రాధాన్యత కార్యక్రమాలను సైతం నిర్వహించడానికి సర్పంచులను నిధుల కొరత వెంటాడుతుంది. సాగునీరు సక్రమంగా అందని పరిస్థితుల్లో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాలువ పూడిక తీత పనులు కూడా ముందుకు సాగలేదు. దీంతో ఈ ఖరీఫ్ సాగు కోసం రైతులకు అగచాట్లు తప్పేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం మాదిరిలా కాకుండా కొత్త ప్రభుత్వం రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరోవైపు యువతకు ఉద్యోగ అవకాశాలు లేక అల్లాడుతున్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకున్న వెంటనే తొలి సంతకం మెగా డిఎస్‌సిపై పెట్టడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. అయితే వివిధ విభాగాల్లో ఇంకా అనేక ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన వివిధ శాఖల్లో మిగిలి ఉన్న పోస్టులను కూడా భర్తీ చేసే విధంగా నూతన సర్కారు కృషి చేయాలని నిరుద్యోగులు ముక్త కంఠంతో కోరుతున్నారు. అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు ప్రాంతాలు పరిశ్రమల ఏర్పాటుకు చాలా అనుకూలంగా ఉన్నాయి. ఇప్పటికే కాకినాడ రూరల్, పెద్దాపురం, సామర్లకోట వంటి ప్రాంతాల్లో పరిశ్రమలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో స్థానిక



యువతకు ఉపాధి అవకాశాలు దక్కడం లేదు. కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో విరివిగా పరిశ్రమలు గనుక నెలకొల్పితే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించే వీలు ఏర్పడుతుంది. ఉమ్మడి జిల్లా ప్రజలు ప్రధానంగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. తాగునీటి వనరులను సక్రమంగా వినియోగించి సురక్షిత నీరు అందేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

నిడదవోలు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కందుల దుర్గేష్‌కు పర్యాటక శాఖ మంత్రిగా అవకాశం దక్కింది. పర్యాటకంగా ఉమ్మడి జిల్లా చాలా అనుకూలమైన ప్రాంతం. ఇప్పటికే దేశ నలుమూలల నుంచి పర్యాటకులు పెద్ద ఎత్తున జిల్లాకు వస్తున్నారు. అయితే గత కొన్నేళ్లుగా పర్యాటక రంగం పూర్తిగా పడకేసింది. కాకినాడ బీచ్ ఒకప్పుడు కళకళలాడేది. పర్యాటకశాఖ నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు అక్కడికి వచ్చేవారు సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. సహజ సిద్ధంగా ఏర్పడిన హోప్ ఐలాండ్ ను పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రామచంద్రాపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వాసంశెట్టి సుభాష్ తొలి ప్రయత్నంలోనే ఎంఎల్‌ఎగా ఎన్నికవ్వగా చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు దక్కింది. కార్మిక, ఫ్యాక్టరీస్, బాయిలర్స్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖను కేటాయించారు. జిల్లాలో ఉన్న వందలాది పరిశ్రమల్లో కార్మికులకు ఉద్యోగం భద్రత కరువైంది. పిఎఫ్, ఇఎస్ఐ వంటి అనేక సౌకర్యాలు అందడం లేదు. కనీస వేతనాలు కరువయ్యాయి. ఆరోగ్య భద్రత కరువైంది. ప్రమాదాలు జరిగినప్పుడు యాజమాన్యాలు తూతూ మంత్రాపు చర్యలతో చేతులు దులుపుకుంటున్నాయి. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులకు భద్రతా సౌకర్యాలు సైతం సక్రమంగా లేవు. కార్మికుల శ్రమ ద్వారా లాభాలను ఆర్జిస్తున్న యాజమాన్యాలు వారి భద్రతను కనీసంగా పట్టించుకోవడం లేదు. జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ కేంద్రంగా ఇఎస్ఐ ఆసుపత్రులు ఉన్నప్పటికీ కార్మికులకు అవసరమైన సరైన వైద్య సౌకర్యాలు అందని పరిస్థితి నెలకొంది. పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉండడం లేదు. పెద్ద పెద్ద వైద్య సేవల కోసం ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టు కుని వారికి కనీస వేతనాలు అందేలా కృషి చేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధి భద్రత కల్పించి కార్మిక రాజ్య బీమా ఆసుపత్రుల ద్వారా పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

సచివాలయ, వాలంటీర్లను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి - కోటనందూరు



గ్రామాల్లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందిని, వాలంటీర్లను క్రమబద్ధీకరించాలని టిడిపి సీనియర్ నాయకులు కాకరాపల్లి సర్పంచ్ బంటుపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 17 గ్రామ పంచాయతీలలో 14 సచివా లయాలు ఉన్నాయని, ఆయా సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పూర్తిస్థాయిలో పని ఉండడం లేదన్నారు. కొంతమంది సిబ్బందిని వారి యొక్క అర్హతను బట్టి వివిధ శాఖలకు బదలాయింపు చేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. వాలంటీర్ల సంఖ్యను కుదించాలని కోరారు. ఈ విధానాన్ని అమలు చేసినట్లయితే ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. జగన్ పాలనలో సచివాలయ, వాలంటీర్లు సిబ్బంది పైనే గ్రామ పరిపాలన ఆధారపడి ఉండటం వల్ల గ్రామ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. గ్రామాలకు ప్రథమ పౌరుడైన సర్పంచ్ అధి కారం పూర్తిగా నిర్వీర్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రా పాలనపై గ్రామ సర్పంచులకు అధికారాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.


పాదయాత్రను ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు

జనసేన నాయకుల అన్నవరం పాదయాత్ర

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన జనసేన నాయకులు అన్నవరం సత్యనారాయణ దేవస్థానానికి పాదయాత్రను శనివారం ప్రారంభించారు. పవన్ కళ్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అచ్చంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ పబ్బినీడి ఈశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి జెండా ఊపి ప్రారంభించారు. తొలుత స్థానిక విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కూటమి ప్రభంజనం సృష్టించిందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ కూటమికి పూర్తి మద్దతునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంతంను కలిసిన పలువురు అధికారులు

ప్రజాశక్తి - కరప


నానాజీకి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

ఎంఎల్‌ఎ పంతం నానాజీని పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నగరంలోని గుడారిగుంటలో నానాజీ స్వగృహానికి కాకినాడ రూరల్, కరప మండలాలకు చెందిన పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.అప్పారావు, తాహశీల్దార్ రామకోటేశ్వరరావు, సూపరింటెండెంట్ కె.భీమ్‌శంకర్, జనసేన నాయకుడు భోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, గణేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వల్లభ స్వామికి రూ.3.81 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం


అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

మండలంలో గల తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామికి శనివారం ఒక రోజు వివిధ రూపాల్లో రూ.3.81 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వా హణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,85,020, అన్నదాన విరాళాల ద్వారా రూ.52,591, కేశఖండన ద్వారా రూ.7,360, తులాభారం ద్వారా రూ.400, లడ్డు ప్రసాదం ద్వారా రూ.36,540 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహార, మధ్యాహ్నం మహా అన్నదానం, ఎండను దృష్టిలో పెట్టుకుని మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు సేవలందించారు.

మంత్రి దుర్గేష్‌ను అభినందించిన ఎంఎల్‌ఎ నానాజీ


మంత్రి కందుల దుర్గేష్‌ను అభినందిస్తున్న ఎంఎల్‌ఎ పంతం నానాజీ

ప్రజాశక్తి - కరప

పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖా మంత్రిగా నియమితులైన కందుల దుర్గేష్‌ను కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎంఎల్‌ఎ పంతం నానాజీ అభినందించారు. శనివారం రాజమహేంద్రవరం నగరంలోని కందుల దుర్గేశ్ నివాసానికి వెళ్లిన నానాజీ ఆయనను శాలువతా సత్కరించారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఆయనను నానాజీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ చినరాజప్పని కలిసిన డిఇఒ

ప్రజాశక్తి - సామర్లకోట



చినరాజప్పను సత్కరిస్తున్న డిఇఒ రమేష్

ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్పను శనివారం కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అచ్చంపేట ఎంఎల్‌ఎ నివాసంలో ఉన్న చినరాజప్పను ఆయన కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. డిఇఒ వెంట ఎంఇఒ-2 పి.పుల్లయ్య, డిసిఇబి సెక్రటరీ వెంకటరావు ఉన్నారు.

ఎంఎల్‌ఎ నెహ్రూను కలిసిన ఎఎన్‌ఎంలు

ప్రజాశక్తి - గండేపల్లి


ఎంఎల్‌ఎ జ్యోతులను అభినందిస్తున్న ఎఎన్‌ఎంలు

ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూను గండేపల్లి మండల ఎఎన్‌ఎంలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు వెంకటలక్ష్మి, హేమ, సంపూర్ణదుర్గ, గణిలక్ష్మి, పరదేశమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు చిన్నారుల కోసం 'నేను బడికి పోతా'

ప్రజాశక్తి-ఆలమూరు


విద్యాశాఖ అధికారులకు ఆదేశాలిస్తున్న డిఇఒ కమల కుమారి

విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు చిన్నారులు బడిలో ఉండే విధంగా 'నేను బడికి పోతా' అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా విద్యాశాఖాధికారిని ఎం.కమలకుమారి అన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ ఉన్న మండల స్టాక్ పాయింట్‌ను స్టేట్ అబ్జర్వర్ మాధవీలతతో కలిసి ఆమె శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఇఒ ఎం.కమలకుమారి మాట్లాడుతూ బడిఈడు బాలలంతా నూరుశాతం పాఠశాలలోనే ఉంటూ విద్య నభ్యసించాలని, బయట ఉండకూదని పిలుపు నిచ్చారు. ఈ నెల 19 వరకు ప్రత్యేకంగా 'నేను బడికి పోతా' అనే కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల పరిధిలో నిర్వహించాల్సి ఉందన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్‌ను అందజేయాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 22 మండలాల్లో స్టాక్ పాయింట్లలో స్టూడెంట్ కిట్లలో భాగంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు చేరుకున్నట్లు తెలిపారు. షూస్ కూడా పూర్తిస్థాయిలో చేరుకోగా, ఇంకా యూనిఫామ్, స్కూల్ బ్యాగ్స్ వెండర్స్ నుంచి మండల స్టాక్ పాయింట్లకు రావాల్సి ఉందన్నారు. స్టూడెంట్ కిట్లలో ఇతర సామగ్రి రాగానే పూర్తి స్థాయి కిట్లను విద్యార్థులకు అందజేస్తామన్నారు. ఈలోగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు వెంటనే విద్యార్థులకు అందజేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో మండల స్టాక్ పాయింట్‌ను ఆమె తనిఖీ చేసి, వస్తువుల నాణ్యతను పరిశీలించారు. జిల్లాలో ఉన్న 1,240 ప్రాథమిక, 86 ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒకటవ తరగతికి విద్యాప్రవేశ్ కార్యక్రమం అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు ఆదేశించినట్లు తెలిపారు. 90 రోజుల పాటు రోజువారీ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా విద్యార్థుల్లో తెలుగు, గణితం అంశాల్లో ఫౌండేషన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో ఉపాధ్యాయులు నిర్వహిస్తే, కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరు కోగలుగుతామనిఅన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఎఎంఒ పి.రాంబాబు, ఎంఇఒలు పి.షాలెంరాజు, పివి.సుబ్బరాజు, పాఠశాల హెచ్‌ఎం బి.అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ ఆనందరావుకు యుటిఎఫ్ అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురం ఎంఎల్‌ఎగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన అయితాబత్తుల ఆనందరావును శనివారం యూటిఎఫ్ ఉపాధ్యాయులు నాయకులు కలిసి అభినందించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు అత్తిలి సురేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎంఎల్‌ఎ ఆనందరావుకు దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని కోరారు. ఎంఎల్‌ఎ ఆనందరావు ను అభినందించిన వారిలో యుటిఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ గుత్తుల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు కొల్లు నవీన్ కుమార్, బుట్ట అప్పారావు, జివి.శ్రీనివాస్, కాదంబరి రామకృష్ణ, జి.త్రినాథ్ కుమార్, జాన్ సురేష్ తదితరులు ఉన్నారు.


అమలాపురం ఎంఎల్‌ఎ ఆనందరావును అభినందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సిఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి-రామచంద్రపురం

సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన సామాజిక పెన్షన్ పెంపు హామీ అమలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తూ వికలాంగులకు రూ .6 వేలు పెంపుపై ద్రాక్షారామం లోని వికలాంగులు సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వెలంపాలెం సర్పంచ్ సుజాత సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు కర్రా తాతీలు, సలాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన వెంకన్న ఆలయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న ఆలయం శనివారం యాత్రికులతో కిక్కిరిసింది. వేకువ జామునే స్వామివారికి సుప్రభాత సేవ తదితర తదితర కార్యక్రమాలు అర్చకులు నిర్వహించి అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పించారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులతో ఉండ ప్రత్యేక దర్శనం, స్పెషల్ దర్శనం, ఉచిత దర్శనం ఏర్పాటు చేశారు. వికలాంగులకు, చిన్నారులు వద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ సౌకర్యం కల్పించారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెతకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. రాత్రి 10 గంటల వరకు యాత్రికుల రద్దీ కొనసాగింది. కార్యక్రమంలో వాడపల్లి ఆలయ మాజీ ధర్మకర్త మండలి కరుటూరి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మందేశ్వరస్వామి ఆదాయం రూ.2,32,377

ప్రజాశక్తి-కొత్తపేట

మందపల్లి గ్రామంలో వేంచేసియున్న మందేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం అమావాస్య సందర్భంగా యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు స్వామివారికి తైలాభిషేకముల ద్వారా రూ.1,61, 545, అన్న ప్రసాదం విరాళాలుగా రూ.70,832 మొత్తం రూ.2,32,377ు ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్, ఇఒ కె.విజయలక్ష్మి తెలిపారు.

గ్రామాల అభివృద్ధి కృషి చేయాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ నూతన మంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేయాలని మండపేట నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు, కపిలేశ్వరపురం సర్పంచ్ సాకా శ్రీనివాస్ కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించడం శుభ పరిణామమని తెలిపారు.

అనారోగ్యంతో న్యాయవాది నారాయణరెడ్డి మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

తన వృత్తిలో విలువలకు కట్టుబడి పని చేస్తారనే మంచి గుర్తింపును దక్కించుకున్న న్యాయవాది కెఆర్‌సి.నారాయణరెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కొంతకాలంగా కేన్సర్ వ్యాధితో బాధపడు తున్నారు. ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో మండపేటలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి ప్రముఖులు, సహచర లాయర్లు సంతాపం తెలిపారు.

'పలుకు'లో అడ్మిషన్లు పారంభం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాజమహేంద్రవరం స్వరాజ్యనగర్ నందు సంకల్పం సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలుకు బదిరుల ఆశ్రమ ప్రత్యేక శిక్షణసంస్థ నందు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పలుకు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు గంటా కనకదుర్గ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మా సంస్థ నందు బదిర పిల్లలకు స్పీచ్ థెరపీ మరియు ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచిత విద్య ఉచిత హాస్టల్ సదుపాయంతో శిక్షణ ఇస్తున్నామన్నారు. మా సంస్థ నందు బదిర పిల్లలకు శిక్షణ, వారి వ్యక్తి వికాసానికి శ్రద్ధ తీసుకుంటామని బదిర పిల్లలు తల్లిదండ్రులు ఈ అవకాశాలు సద్వినియోగపరచుకోవాలన్నారు. వివరాలకు సెల్:నెంబర్‌లో 9290717628 సంప్రదిం చాలన్నారు.

వేతనాలు చెల్లించాలని బిఎల్‌ఒల వినతి

ప్రజాశక్తి-మామిడికుదురు

ఎన్నికల విధుల్లో పాల్గొన్న తమకు వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ శనివారం బి ఎల్‌ఒలు తహశీల్దార్ మెరికమ్మకు వినతిపత్రం అందించారు. ఓటర్ల తొలగింపు ఇంటింటా సర్వే తదితర పనులలో సేవల్లందించామని రూ.24వేలు బకాయిలు రావలచి ఉందని వినతిపత్రం లో పేరుకున్నారు.